ఎన్నిక



కోలి సమాజ్ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా బాబయ్య

షాద్‌నగర్ అర్బన్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): కోలి సమాజ్ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా షాద్‌నగర్‌కు చెందిన అందె బాబయ్య ముదిరాజ్ ఎన్నికయ్యారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం లోని లక్నోలో అఖిల భారత కోలి(ముదిరాజ్) సమాజ్ జాతీయ అధ్యక్షుడు వీరేంద్ర కశ్యప్‌కోలి అధ్యక్షతన ఆదివారం జరిగిన కార్యవర్గ సమావేశంలో తెలంగాణ రాష్ట్రం నుంచి జాతీయ కార్యవర్గ సభ్యుడిగా అందె బాబయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాబాయ్య మాట్లాడుతూ... బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకుడిగా పనిచేస్తున్న తనను జాతీయ కోలి సమాజ్ సభ్యుడిగా ఎన్నుకోవడం ఆనందంగా ఉందని, ముదిరాజ్ సమాజం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ మేరకు వీరేంద్ర కశ్యప్ కోలి, రాష్ట్ర అధ్యక్షుడు కె. హనుమంత రావులకు కృతజ్ఞతలు తెలిపారు.

సంస్థాగత నిర్మాణంపై
బీజేపీ నజర్

వివరాలు 5లో..

- 24 మండలాలు, డివిజన్లు, కార్పొరేషన్లకు అధ్యక్షుల ప్రకటన
- జిల్లా కౌన్సిల్ సభ్యులుగా మరో 24 మంది నియామకం

పండగపూట నిత్యావసర వస్తువుల ధరలు భగ్గుమంటున్నాయి. సంక్రాంతి అంటేనే పిండి వంటలు గుర్తుకు వస్తాయి. పండగ పూట వాటిని చేసుకోలేని పరిస్థితి నెలకొంది. ఏది కొందామన్నా ధరలు మండిపోతున్నాయి. ఆకాశానికి నిచ్చెన వేసిన ధరలు పేద మధ్య తరగతి కుటుంబాలకు భారంగా మారాయి. సరుకులు కొనలేక ఇబ్బందులు పడుతున్నారు. సంప్రదాయాన్ని వదులుకోలేక తక్కువ మొత్తంలో పిండి వంటలను చేసుకుంటున్నారు.

ఏం కొంటాం.. ఏం తింటాం..

పిండి వంటలకు ఉపయోగించే వస్తువుల ధరలు పెరిగిపోయాయి. ముఖ్యంగా కొనకుండానే పప్పుల ధరలు ఉడుకుతున్నాయి. నువ్వులు రూ. 195, పల్లీలు రూ. 130, బెల్లం రూ.75 ధర పలుకుతుండటంతో మధ్యతరగతి కుటుంబాలు కొనుగోళ్లను తగ్గించుకున్నాయి. గతేడాది కంటే ఈసారి ధరలను పోలిస్తే కిలోపై రూ.50వరకు పెరిగాయి.



పండగ పూట..
ధరల మంట

నింగినంటిన నిత్యావసరాలు



కాగుతున్న నూనెలు
ఘాటెక్కిన అల్లం వెల్లుల్లి
బెంబేలెత్తుతున్న సామాన్యులు
ధరలను నియంత్రించాలంటున్న మధ్యతరగతి కుటుంబాలు

పప్పుల ధరలు (కిలో, రూపాయల్లో)

	2024	2025
కంది	110	165
పెసర	105	130
మినప	98	160
శనగ	80	100
వేరుశనగ	123	130

రంగారెడ్డి అర్బన్/యాచారం, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : సంక్రాంతికి వారం రోజుల ముందు నుంచే ప్రతీ ఇంట్లో పిండివంటలు ఘుమఘుమలాడుతుంటాయి. నిరుపేదలైనా తమ స్థాయి తగ్గట్టు సకినాలు, అప్పాలు, తదితర వంటకాలు చేసుకుంటుంటారు. ఈ సారి అతివృష్టి, అనావృష్టికితోడు అడ్డగోలుగా పెరిగిపోతున్న ధరలు పేదింట్లో పొయ్యి వెలిగే పరిస్థితి కనిపించడం లేదు. ప్రస్తుత మార్కెట్‌లో సరుకుల ధరలు చూస్తే సామాన్యుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. నింగినంటిన ధరలతో పేద, మధ్యతరగతి

మిగతా 6వ పేజీలో...

ధరలు బాగా పెరిగాయి

ధరలు విపరీతంగా పెరిగాయి. ఉప్పు నుంచి పప్పు వరకు, మంచి నూనె నుంచి అల్లం, వెల్లులీ వరకు అన్నీ ధరలు భగ్గుముంటున్నాయి. సంక్రాంతి పండగకు సరుకులో కోసం రూ.1200 తీసు



కొని దుకాణంకు పోతే పప్పులు, మంచినూనెలకే సరి పోయినవి. ఉన్న డబ్బులతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

అండాలు,
గృహిణి నజ్దిక్‌సింగారం



భోగ భాగ్యాల భోగి నేడే

సరదాల సంక్రాంతి రానేవచ్చింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి సంబురాలు ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు ముచ్చటగా జరుపుకునే పండగ నేపథ్యంలో తొలిరోజు సోమవారం భోగి పండగను జరుపుకునేందుకు ప్రజలంతా సిద్ధమయ్యారు. రథం ముగ్గులు వేసేందుకు మహిళలు సిద్ధమయ్యారు. భోగి మంటలు వేసేందుకు చిన్నాపెద్ద రెడీ అయ్యారు. పండగ నేపథ్యంలో వీధుల్లో గంగిరెద్దుల విన్యాసాలు కనిపిస్తున్నాయి. ఉపాధికి ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారంతా సొంతూరికి చేరుకోవడంతో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొంది. గాలి పటాలు ఎగురవేస్తూ పిల్లలు, యువకులు సందడి చేస్తున్నారు. ప్రతీ ఇంటి నుంచి పిండి వంటల ఘుమఘుమలు వస్తున్నాయి.

రంగారెడ్డి అర్బన్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి)



సీఎంతో ప్రొఫెసర్ హరగోపాల్, తదితరులు

31న మొగిలిగిద్దకు సీఎం రాక

షాద్‌నగర్, జనవరి 12: (ఆంధ్రజ్యోతి) : ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద ఉన్నత పాఠశాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 31న సందర్శించనున్నారు. ఈ మేరకు శనివారం రాత్రి ఆ గ్రామవాసి ప్రొఫెసర్ హరగోపాల్ సీఎంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొగిలిగిద్ద ఉన్నత పాఠశాల 150 వసంతాలు పూర్తి చేసుకుందని తెలిపారు. ఈ నేపథ్యంలో బడిలో నిర్వహించే ఉత్సవాలను ప్రారంభించాల్సిందిగా సీఎంను ఆహ్వానించామని తెలిపారు. దీనికి రేవంత్ అంగీకరిస్తూ ఈ నెల 31న పాఠశాలను సందర్శిస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కలెక్టర్ నారాయణరెడ్డికి సీఎం ఫోన్ చేసి.. తన పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారని చెప్పారు. అలాగే పాఠశాలకు చెందిన సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరిస్తానన్నారు. సంక్రాంతి పండుగ ముగిసిన తర్వాత జిల్లా కలెక్టర్ మొగలిగిద్ద పాఠశాలను సందర్శిస్తారని తెలిపారు.

హీమాంక్షి పరిశ్రమపై ఫుడ్‌సేఫ్టీ అధికారుల దాడులు

రూ. 14లక్షలు విలువ చేసే ముడిసరుకు స్వాధీనం

కాలం చెల్లిన సరుకులు విదేశాలకు ఎగుమతి

షాద్‌నగర్, జనవరి 12: (ఆంధ్రజ్యోతి) : గడువు తీరిన బేకరీ పదార్థాలను విదేశాలకు ఎగుమతి చేస్తున్న హీమాంక్షి బేకర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో ఫుడ్‌సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ టీం అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. తనిఖీలో భాగంగా రూ.14.29 లక్షలు విలువ చేసే గడువు తీరిన బేకరి పదార్థాలను సీజ్ చేశారు. వివరాల్లోకి వెళ్లితే.. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం మేకగూడ గ్రామంలో హీమాంక్షి బేకర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో బేకరీ పదార్థాలను తయారు చేసి ప్రముఖంగా పేరున్న అన్ని బేకరీలకు సరఫరా చేస్తుంటారు. అంతేకాకుండా పరిశ్రమలో బేకరీలకు సంబంధించిన ముడి సరుకును కూడా తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. హీమాంక్షి పరిశ్రమలో ఎలాంటి నాణ్యత లేని ముడి సరుకును తయారు చేస్తున్నారని హైదరాబాద్‌లోని ఫుడ్‌సేఫ్టీ ఉన్నతాధికారులకు సమాచారం అందింది. ఈ పరిశ్రమపై నిఘా పెట్టిన ఫుడ్‌సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం అధికారులు ఈ నెల 8న పరిశ్రమపై దాడులు నిర్వహించి గడువు తీరిన 170 కేజీల కేక్ జెల్, 360 కేజీల హైడ్రోజినేటెడ్ వెజిటేబుల్స్, 375 కేజీల మిల్క్ పౌడర్, 25 కేజీల టోపికో స్టార్చ్, 625 కేజీల మోడిఫైడ్ స్టార్చ్ లాంటి వస్తువులను సీజ్ చేశారు. పరిశ్రమలో ఎక్కడిపడితే అక్కడ గుట్కా ఉమ్మివేయడం, బేకరీలో ఉపయోగించే ఆహారపదార్థాల నిల్వ ఉంచడంలో నిర్లక్ష్యం వహించనందున పరిశ్రమ యజమానిపై కేసు నమోదు చేసినట్లు తెలిసింది.



గడువు తీరిన ముడి సరుకులను సీజ్ చేసిన అధికారులు

నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ
మంద జగన్నాథ్ కన్నుమూత



ఆమనగల్లు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ, సీనియర్ రాజకీయ నాయకుడు డాక్టర్ మంద జగన్నాథ్ మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగు పర్యాయాలు జగన్నాథ్ ఎంపీగా గెలిచారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో క్రియాశీలకపాత్ర పోషించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రెండు పర్యాయాలు ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా పని చేశారు. జగన్నాథ్ అంత్యక్రియలు సోమవారం మధ్యాహ్నం సైదాబాద్‌లోని దోబీగాట్ శ్మశాన వాటికలో నిర్వహించనున్నట్లు ఆయన కుమారుడు శ్రీనాథ్ తెలిపారు. మాజీ ఎంపీ మృతి పట్ల నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, చల్లా వంశీచంద్‌రెడ్డి, గోలి శ్రీనివాస్‌రెడ్డి సంతాపం తెలిపారు.



కడ్తాలలో గోదాదేవి రంగనాథ స్వామివారి కల్యాణం

కల్యాణం.. కమనీయం

మొయినాబాద్: జనవరి 12, (ఆంధ్రజ్యోతి) : మొయినాబాద్ మండలం చిలుకూరు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ఆలయంలో స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి బోనాలు సమర్పించారు. ఒగ్గు కళాకారులు స్వామివారి చరిత్రపై ఒగ్గు కథ నిర్వహించారు. సాయంత్రం శివసత్తులు అగ్నిగుండాలు తొక్కే కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఉత్సవాల్లో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, ఆలయ కమిటీ అధ్యక్షుడు సంగేరి మల్లేష్, కార్యదర్శి గున్నాల గోపాల్‌రెడ్డి, మత్స్యసహకార సంఘం చైర్మన్ శ్రీరాములు ముదిరాజ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కె అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మొయినాబాద్: మల్లికార్జున ఆలయం వద్ద భక్తుల కోలాహలం

కడ్తాలలో గోదాదేవిరంగనాథ స్వామి పరిణయం

కడ్తాల్ : మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి దేవాలయంలో శ్రీగోదాదేవి, రంగనాథ స్వామి కల్యాణోత్సవం ఆదివారం కనుల పండువగా నిర్వహించారు. బాచిరెడ్డి మంజుల నరేందర్ రెడ్డి, రమేశ్ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మహిళలు తలంబ్రాలతో కళ్యాణానికి హాజరయ్యారు. అనంతరం కాంటేకార్ రాఘవేందర్, విష్ణు , శేఖర్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్, ఆమనగల్లు మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహ్మా రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మనాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ చేగూరి వెంకటేశ్, బాచిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కంబాల పరమేశ్ పాల్గొన్నారు.

పందెం కోడీ

నగర శివార్లలో జోరుగా కోళ్ల పెంపకం

- మొయినాబాద్ మండలం నుంచి ఆంధ్రాకు తరలింపు
- సంక్రాంతికి నాటుకోళ్లకూ భలే గిరాకీ
- జాతీయ రహదారిపై అమ్మకాలు



మొయినాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : సంక్రాంతి పండగ వచ్చిందంటే మొదట నాటు కోడి గుర్తుకు వస్తుంది. ఈ పండగకు కోడి పందేలు జోరుగా సాగుతాయి. అంతేకాకుండా పండగ రోజు నాటు కోడి కూర వండుకోవడానికి అధిక ప్రాధాన్యం ఇస్తారు. దీంతో నగర శివారులోని వ్యవసాయ క్షేత్రాల్లో పందెం కోళ్లతో పాటు నాటు కోళ్ల పెంపకం చేపడుతున్నారు. ఆంధ్రా ప్రాంతానికి చెందిన వారితో పాటు హైదరాబాద్‌కు చెందిన చాలామంది చేవెళ్ల, మొయినాబాద్ తదితర ప్రాంతాల్లో ఉన్న వ్యవసాయ క్షేత్రాల్లో పెంచుతున్న నాటు కోళ్లను కొనుగోలు చేసి తీసుకెళ్తుంటారు. ఇక్కడ పెంచుతున్న పందెంకోళ్లకూ

మిగతా 6వ పేజీలో...



మొయినాబాద్ మండలంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో పెంచుతున్న నాటుకోళ్లు

భలే గిరాకీ..

సంక్రాతి పండగ సందర్భంగా నాటు కోళ్లకు మంచి డిమాండ్ ఉంటుంది. పల్లెలు పట్టణాలు అనే తేడాలేకుండా నాటు కోడికూర తినేందుకు ప్రతి ఒక్కరు ఇష్టపడుతుంటారు. కనుమ రోజు కచ్చితంగా ఇంట్లో మాంసాహారం ఉండాల్సిందే. అందులో నాటు కోడి పక్కా ఉంటుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్-బీజాపూర్ హైవేపై ప్రత్యేకంగా నాటుకోళ్ల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. స్థానికులతో పాటు నగరం నుంచి వచ్చి ఇక్కడి నాటు కోళ్లను కొనుగోలు చేస్తున్నారు. చికెన్‌సెంటర్ల నిర్వాహకులు సైతం బ్రాయిలర్ చికెన్ అమ్మకాలతో పాటు నాటు కోళ్లను తెచ్చి అమ్ముతున్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా నాటు కోడికి అధిక ధర పలుకుతోంది. కిలో కోడి రూ.900 నుంచి రూ.1800 వరకు అమ్ముడుపోతుంది.

అమీర్‌పేట గ్రామవాసికి యువరైతు అవార్డు



కోదండరాం నుంచి అవార్డు అందుకుంటున్న ఇమ్మడి ప్రవీణ్

మహేశ్వరం, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని యువ రైతులందరూ సంఘటితమై వ్యవసాయ రంగానికి పునాదులు వేయాలని ప్రొఫెసర్, ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని సేవ్ గ్లోబల్ ఫార్మర్స్ ఆధ్వర్యంలో నగరంలోని రూట్స్ కాలేజీ ఆడిటోరియంలో ఆదివారం యువరైతు పురస్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోదండరామ్ చేతుల మీదుగా మహేశ్వరం మండలం అమీర్‌పేట గ్రామానికి చెందిన ఇమ్మడి ప్రవీణ్ యువరైతు పురస్కారం అవార్డు అందుకున్నారు. జనవరి 12న యువరైతు దినోత్సవంగా ప్రకటించాలని ప్రొఫెసర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భిక్షపతి, రవీందర్, శ్రవణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.







సర్వాయి పాపన్న నేటి తరానికి ఆదర్శం

ఘట్‌కేసర్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌ను నేటి తరానికి ఆదర్శమని బషీరాబాద్ ఎంపీడీవో మనుపాటి విజయ్ కుమార్ అన్నారు. సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్‌కు నివాళి కార్యక్రమంలో భాగంగా స్థానిక బైపాస్ చౌరస్తాలో గల పాపన్న గౌడ్ విగ్రహానికి ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు.

క్రీడలతో స్నేహభావం పెంపు

పరిగి,జనవరి 12 (ఆంధ్రజ్యోతి): క్రీడాపోటీలతో స్నేహభావం పెంపొందుతుందని పీసీసీ సభ్యుడు రీతికొరెడ్డి అన్నారు. పరిగి మండలం నస్కల్‌లో ఆదివారం క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడాకారులను ప్రోత్సహించడంలో ఎల్లప్పుడు ముందు ఉంటానని తెలిపారు.

జేపీ దర్గా అభివృద్ధికి కృషి


దర్గాలో ఎమ్మెల్యే శంకర్

కొత్తూర్, జనవరి 12(ఆంధ్ర జ్యోతి): మండల పరిధిలోని ఇన్ముల్‌నర్వ గ్రామ శివారులోని హజ్రత్ జహంగీర్‌పీర్ దర్గా అభివృద్ధికి కృషి చేస్తామని, ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈనెల 16నుంచి మూడు రోజులపాటు రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం దర్గాను ఎమ్మెల్యే దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గా పరిసరాల్లో ఏర్పాట్లను పరిశీలించి పోలీసులు, వక్ఫ్‌బోర్డు అధికారులతో మాట్లాడారు. ఉర్సు నిర్వహణకు వక్ఫ్‌బోర్డు నుంచి రూ.15లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. మరో రూ.5లక్షల మంజూరుకు కృషి చేస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాప్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ నర్సింహారావు, దర్గా సూపరింటెండెంట్ సత్తార్, ట్రాన్స్‌కో ఏఈ రమేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సులోచనా కృష్ణారెడ్డి తదితరులున్నారు. కాగా, ఉసిరంటే తనకు ఎంతో ఇష్టమని, అవి కన్పిస్తే చాలు వెంటనే కొనుక్కుంటానని ఎమ్మెల్యే అన్నారు. దర్గాను దర్శించుకున్న పరిసరాల్లో ఉన్న జామకాయల దుకాణం వద్దకు వెళ్లిన ఎమ్మెల్యే.. అక్కడ ఉసిరికాయలు కొనుగోలు చేశాడు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

షాబాద్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదని చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్ అన్నారు. ఆదివారం సంకేపల్లిగూడ గ్రామానికి చెందిన మామిడి వెంకట్‌రెడ్డికి సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును ఆయన అందజేశారు.

సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేయాలి

దౌల్తాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): సనాతన ధర్మ పరిరక్షణకు యువత కృషి చేయాలని నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలం అంబాతాయ క్షేత్రం ఆదిత్య పరాశ్రీస్వామి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో ఆదివారం నూతన ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను యువకులు స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగు జాడల్లో నడవాలని సూచించారు. హిందు ధర్మం చాలా గొప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాకేశ్, బాబుసింగ్, ప్రభాకర్, వెంకట్రావ్, బోడివెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తీరిన నీటి సమస్యకు పరిష్కారం


బోరు పనులు ప్రారంభిస్తున్న నారాయణ

పూడూరు, జనవరి 12, (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని దేవనొనిగూడ గ్రామానికి చెందిన ఉదాన్‌రావు నారాయణ సొంత డబ్బులతో బోరు వేయించారు. ఆదివారం అట్టి పనులకు నారాయణ పూజలు చేసి ప్రారంభించారు. గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని, మిషన్ భగీరథ నీళ్లు అరకొరగా వస్తున్నాయని తెలిపారు. నారాయణ సాయంతో బోరు వేయడంతో నీటి సమస్య తీరినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ, పత్తి శంకరయ్య, యు.భాస్కర్, వెంకటయ్య, విశ్వనాథం, యు.శ్రీనివాస్, అంజయ్య, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

పరిగి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): పేదలకు వైద్య పరంగా సీఎంఆర్ఎఫ్ ఆదుకుంటుందని రంగంపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వీరారెడ్డి అన్నారు. గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో ఆదివారం బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాంచందర్, నాయకులు శశిరెడ్డి, రాజేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, రాములు, చంద్రయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో గ్రామాల అభివృద్ధి


సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సురేందర్‌రెడ్డి, నర్సిరెడ్డి

యాలాల, జనవరి 12, (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి చొరవతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని యాలాల పీఏసీఎస్ ఛైర్మన్ సురేందర్‌రెడ్డి, యాలాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డిలు పేర్కొన్నారు. మండల పరిధిలోని అన్నసాగర్ గ్రామంలో ఆదివారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అన్న సాగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, సాయిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కర్రె శ్రీనాథ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

తౌర్యానాయక్‌తండాలో సీసీ రోడ్డు ప్రారంభం

బషీరాబాద్: తౌర్యానాయక్‌తండాలో సీసీ రోడ్డు పనులను నావాంద్గీ పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ అజయ్‌ప్రసాద్ ఆదివారం ప్రారంభించారు. ఎస్‌డీఎఫ్ నిధులు రూ.3లక్షలు మంజూరు కావడంతో పనులు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ సభ్యులు అనూప్‌ప్రసాద్, తండా యువకులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు పూర్తి

తాండూరు రూరల్: మండలంలోని గోనూరులో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.8లక్షలు మంజూరయ్యాయి. అట్టి నిధులతో మార్కెట్ కమిటీ డైరెక్టర్ విజయభాస్కర్‌రెడ్డి సీసీరోడ్డు పనులు చేపట్టారు. గ్రామంలోని ఈశ్వరుని దేవాలయం నుంచి మెయిన్ రోడ్డు వరకు, అదేవిధంగా మజీద్ నుంచి మెయిన్ రోడ్డు వరకు పనులు పూర్తి చేశారు. ఈశ్వర దేవాలయం నుంచి పోచమ్మ దేవాలయం వరకు 800మీటర్ల దూరం వరకు రోడ్డు నిర్మాణం పూర్తయింది. దీంతో పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న మురుగునీటి కాల్వను సైతం సీసీబెడ్డు వేసి నిర్మాణం పూర్తి చేశారు. సమస్య తొలగిందని గ్రామస్తులు పేర్కొన్నారు.

స్పెషల్ బాదుడు

ప్రయాణికులను దోచుకుంటున్న ఆర్టీసీ



శంషాబాద్‌లో బస్సు ఎక్కడానికి కిక్కిరిసిన ప్రయాణికులు

యాచారం/శంషాబాద్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ వేళప్రయాణికుల జేబులు ఖాళీ చేస్తున్నారు. స్పెషల్ బస్ పేరుతో ఆర్టీసీ అడ్డగోలుగా రేట్లు పెంచి అందినకాడికి దండుకుంటున్నారు. సంతోష్‌నగర్ నుంచి యాచారం వరకు ఆర్డనరీ బస్సు సాధారణ చార్జీ రూ.50 ఉందని ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ వెంకటనర్సప్ప తెలిపారు. దేవరకొండ డిపోకు చెందిన అధికారులు స్పెషల్ బస్ పేరుతో రూ.100 వసూలు చేస్తున్నారు. అంతేగాకా ప్రతి స్టాప్‌లో ఆపుతూ బస్సు కిక్కిరిసేలా ప్రయాణికులను ఎక్కిస్తున్నారు. ఎందుకు ఇంత రేటు పెంచారని ప్రయాణికులు ప్రశ్నిస్తే దిగండి.. లేదా మేం చెప్పినంతా టికెట్ తీసుకోవాలని కండక్టర్ వసూలు చేశారని ప్రయాణికులు వాపోతున్నారు. క్రూయిజర్లు సంతోష్‌నగర్ నుంచి యాచారం వరకు రూ.70 తీసుకుంటే ఆర్టీసీ మాత్రం రూ.100 చేసింది. ఈ విషయమై దేవరకొండ డీఎం రమేశ్‌బాబు ఆంధ్రజ్యోతి వివరణ కోరగా సంతోష్‌నగర్ నుంచి యాచారం వరకు రూ.100 తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఆంధ్రావైపు వాహనాల బారులు



ఇబ్రహీంపట్నంలో సాగర్ రహదారిపై బారులు తీరిన వాహనాలు

ఇబ్రహీంపట్నం, జనవరి 12(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగకు ఆంధ్రా జనం హైదరాబాద్ నుంచి సొంతూళ్లకు పయనమయ్యారు. ఆది వారం నాగార్జునసాగర్ రహదారిపై వాహనాలు బారులుతీరాయి. ఇబ్రహీంపట్నం పరిసరాల్లో భవన నిర్మాణ కార్మికులుగా ఎక్కువ సంఖ్యలో ఆంధ్ర వాళ్లే ఉన్నారు. వీరంతా సొంతూళ్లకు వెళ్లడంతో పనులు దాదాపు నిలిచిపోయాయి. కోడి పందాలకోసం ఈ ప్రాంతం నుంచి ఎక్కువ సంఖ్యలో తరలివెళ్తున్నారు. ఇప్పటికే అక్కడ హోటళ్లు, రిసార్టులను బుక్ చేసుకున్నారు. ఆదిబట్ల, తుర్కయాంజాల్, పెద్దఅంబర్‌పేట్, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీల నుండి పలువురు రాజకీయ నాయకులు, రియల్టర్లు నాలుగైదు రోజులు బస చేసేందుకు మూటముళ్లే సర్దుకుని ఇప్పటికే అక్కడకు చేరుకున్నారు.



జోరుగా పిండి వంటలు

సంక్రాంతి సందడి మొదలైంది. నేటి నుంచి ప్రారంభమయ్యే బోగి, సంక్రాంతి, కనుమ జరుపుకునేందుకు ప్రతి పల్లె సిద్ధమైంది. ఊరూ వాడా పండుగ శోభతో కళకళలాడుతున్నాయి. పట్టణాల నుంచి పల్లెలకు చేరుకుంటున్న వారితో బస్సులు, బస్టాండ్లు కిటకిటలాడుతున్నాయి. ప్రభుత్వం విద్యా సంస్థలకు సెలవులు ఇవ్వడంతో పతంగులు ఎగురవేస్తూ పిల్లలు సందడి చేస్తున్నారు. ఇంటింటా పిండివంటల ఘుమఘుమలు, వాకిట్లో రంగవళ్లులు పరుచుకుంటున్నాయి. కొనుగోలుదారులతో మార్కెట్లు, కిరాణా దుకాణాలు కిక్కిరిసిపోతున్నాయి.

- ఆమనగల్లు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి)

సంక్రాంతి సందడి

సొంత గ్రామాలకు పయణమైన ప్రజలు

పెద్దల పర్యవేక్షణ తప్పనిసరి

సంక్రాంతి వేళ చిన్నారులు గాలిపటాలు ఎగురవేసే క్రమంలో జాగ్రత్తలు తీసుకోవాలి. తెగిన గాలిపటాల కోసం వెనుకా ముందు చూసుకోకుండా పరుగెత్తం గాని, భవనాలపై నుంచి దూకే ప్రయత్నాలు చేయవద్దు. పిల్లలు గాలిపటాలు ఎగరవేసేటప్పుడు పెద్దల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలి. లేకుంటే పండుగ వేళ ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంటుంది. జాగ్రత్తలు తీసుకుంటూ పండుగను జరుపు కోవాలి.

- బాలకృష్ణారెడ్డి, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్

నిబంధలు పాటించాలి

పిల్లలు గాలిపటాలు ఎగురవేసే క్రమంలో పోలీసు నిబంధనలు కచ్చితంగా పాటించాలి. ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను ఉపయోగించవద్దు. పండుగవేళ పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేకశ్రద్ధ వహించాలి. ఎత్తుగా ఉన్న భవనాలపై నుంచి గాలిపటాలను ఎగరవేయవద్దు. చైనా మాంజా విక్రయించినా, వినియోగించినా కఠినంగా చర్యలు తీసుకుంటాం.

- పవన్‌కుమార్ రెడ్డి, సీఐ, మొయినాబాద్ పోలీస్‌స్టేషన్

» ఎత్తయిన భవనాలు, రోడ్లపై ఎగురవేయవద్దు

» పిల్లలపై పెద్దల పర్యవేక్షణ తప్పనిసరి

» అజాగ్రత్తగా ఉంటే ప్రాణాలు పోయే ప్రమాదం



మొయినాబాద్ రూరల్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సెలవులు రావడంతో గాలి పటాల సందడి మొదలైంది. రంగురంగుల పతంగులు కనువిందు చేస్తున్నాయి. పిల్లలంతా ఒకచోట చేరి ఎగురవేస్తూ సందడి చేస్తున్నారు. అప్రమత్తంగా లేకపోతే ఈ సంతోషంలో విషాదం చోటుచేసుకునే ప్రమాదం ఉంది. గాలి పటాలు ఎగురవేస్తూ భవనాల పై నుంచి కిందపడి కొందరు, చిక్కుకున్న పతంగులు తీయబోయి కరెంట్ షాక్‌తో పిల్లలు మృతిచెందిన ఘటనలు గతంలో ఎన్నో చూశాం. ఇలాంటి విషాధ గటనలు జరుగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. పెద్దల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాల్సిన అవసరం ఉంది.



విక్రయానికి సిద్ధంగా ఉన్న గాలి పటాలు, దారాలు

భవనాలపై వద్దు..

- పిల్లలు ఎక్కువగా ఇళ్లపైనే పతంగులు ఎగురువేస్తుంటారు. ఇది ప్రమాదాలకు దారి తీస్తుంది. పతంగులు ఎగురవేసే క్రమంలో భవనం పైనుంచి కిందపడే ప్రమాదం ఉంది.
- రహదారులపై ఎగురవేస్తూ వాహనాల కిందపడే ప్రమాదముంది. ఖాళీగా ఉన్నా సరే.. రోడ్లపై ఎగురవేయవద్దు.
- విమానాశ్రయాల చెంత నిషేదం ఉంది. వీటికి సమీపంలో ఎగురవేయవద్దు.
- విద్యుత్ లైన్లకు దూరంగా పతంగులను ఎగురవేయాలి.
- పతంగులను ఎగురవేసేందుకు మెటాలిక్ దారాలను ఉపయోగించవద్దు. మెటాలిక్ దారాలతో విద్యుత్ తీగలు తెగిపడ్డట్లు తెలిస్తే 1912కు సమాచారం ఇవ్వాలి.

ఇలాగైతే సురక్షితం

- నైలాన్, సింథటిక్ దారాలు, చైనా మాంజాలు వాడొద్దు. కాటన్ మాంజాలు మేలు.
- పిల్లలు చైనా మాంజా వాడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి

గాలిపటమా పద పదా..



షాద్‌నగర్ అర్బన్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగతో పతంగుల జోరు.. పిల్లల హుషారుతో ఊళ్లన్నీ సందడి చేస్తున్నాయి. ఒక్క షాద్‌నగర్‌లోనే నాలుగు హోల్‌సెల్, 50 వరకు రిటైల్ దుకాణాలు వెలిశాయి. కాన్పూర్, అహ్మదాబాద్‌ల నుంచి ప్లాస్టిక్ గాలిపటాలు, హైదరాబాద్ దూల్‌పేట నుంచి కాగితపు పతంగులు, ఢిల్లీ నుంచి బట్ట గాలి పటాలను తెప్పించి విక్రయిస్తున్నారు. చైనా మాంజాను ప్రభుత్వం నిషేధించడంతో వాటి స్థానంలో 6, 9 పొరల కాటన్ దారాన్ని విక్రయిస్తున్నారు. ప్లాస్టిక్ పతంగులను రూ.2 నుంచి రూ.20కి, కాగితపు గాలి పటాలను రూ.20 నుంచి రూ.30 వరకు, బట్ట పతంగులను రూ.40 నుంచి రూ.300 వరకు విక్రయిస్తున్నారు. ప్లాస్టిక్ చరాక్‌లు రూ.8 నుంచి రూ.50, కట్టె చరాక్‌లు రూ.50 నుంచి రూ.200కు అమ్ముతున్నారు. 100 నుంచి 900 మీటర్ల దారాన్ని రూ.2 నుంచి రూ.40 వరకు విక్రయిస్తున్నారు.

వ్యాపారం ఆశించిన స్థాయిలో లేదు

పతంగులకు ఏటేటా ఆదరణ తగ్గుతున్నది. విద్యార్థులపై ఇంటర్నెట్, సెల్‌ఫోన్ల ప్రభావం ఎక్కువగా ఉంది. గతంలో సంక్రాంతికి విద్యా సంస్థలకు 12 రోజులు సెలవులు ఇచ్చేవారు. ప్రస్తుతం నాలుగు రోజులు ఇస్తున్నారు. వెంటనే పరీక్షలు ఉండడంతో ఈ ఏడాది కూడా గాలి పటాల వ్యాపారం ఆశించన స్థాయిలో ఉండడం లేదు.

- పలబట్ల యాదగిరి, వ్యాపారి, షాద్‌నగర్

స్థానిక ఎన్నికలకు సమాయత్తం కావాలి



సమావేశంలో తల్లోజు ఆచారి, తదితరులు

ఆమనగల్లు, జనవరి 12(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని ఎన్‌బీసీ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి పిలుపునిచ్చారు. బీజేపీలో సామాన్య కార్యకర్తలకు సైతం తగిన సమయంలో గుర్తింపు లభిస్తుందని అన్నారు. బీజేపీ ఆమనగల్లు మున్సిపాలిటీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కర్నాటి విక్రమ్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా కౌన్సిలర్ మెంబర్ చెక్కాల లక్ష్మణ్‌లకు ఆదివారం ఆమనగల్లు పట్టణంలోని బీజేపీ కార్యాలయం వద్ద నిర్వహించిన అభినందన కార్యక్రమానికి ఆచారి ముఖ్య అతిథిగా హాజరై వారిని సత్కరించి అభినందించారు. బీజేపీ కౌన్సిలర్ మెంబర్ దుర్గప్రసాద్, నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, నాగర్‌కర్నూల్ బీజేవైఎం కో-కన్వీనర్ రవిరాథోడ్, నాయకులు శేఖర్, జంగం వెంకటేశ్, రాజు, తదితరులున్నారు.

ఎస్సీ వర్గీకరణతోనే ఉపకులాలకు న్యాయం



లింగంపల్లిలో ఎమ్మార్పీఎస్ ప్రచార జాత

మంచాల, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణతోనే ఉపకులాలకు సమన్యాయం జరుగుతుందని మాదిక జేఏసీ నియోజకవర్గ అధ్యక్షుడు కంబాలపల్లి భాస్కర్ అభిప్రాయపడ్డారు. ఫిబ్రవరి 7న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో తలపెట్టిన సభకు సంబంధించి మంచాల మండల పరిధి లింగంపల్లిలో ఆదివారం ప్రచారజాత నిర్వహించారు. అనంతరం ఇక్కడి ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ జేఏసీ నియోజకవర్గ అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం సాగే అంతిమ సమరంలో లక్షడప్పులతో శ్రేణులు కదం తొక్కాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు పల్లాటి సుధాకర్, స్టాలిన్, దంచుక భిక్షపతి, యాదయ్య, రాజు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



సబితారెడ్డితో ప్రజాప్రతినిధులు

కందుకూరు, జనవరి 12(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సాధ్యమైందని, సంవత్సర కాలంలో కాంగ్రెస్ ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. మండలంలోని అగర్మియాగూడ మాజీ సర్పంచ్ ఇభూపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రేవంత్‌రెడ్డితో కలిసి గ్రామాభివృద్ధికి రూ.20లక్షల నిధులు మంజూరు చేయాలని ఆదివారం ఎమ్మెల్యేను ఆమె నివాసంలో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా.. బీఆర్ఎస్ హయాంలో మంజూరైన నిధులు తప్ప.. కొత్తగా నిధులు మంజూరు కాలేదన్నారు. నాయకులు జంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, పెద్దిరాజు, సంతోష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పరిహారం సరే.. ప్లాట్లు ఎక్కడ?

» ఫార్మాసిటీ భూ బాధిత రైతులు

» ప్లాట్ల కేటాయింపు లిస్టులో పేరు లేకపోవడంపై ఆందోళన



మేడిపల్లిలో లిస్టులో పేర్లు చెక్ చేసుకుంటున్న రైతులు

యాచారం, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఫార్మాసిటీ కొరకు భూములను తీసుకున్న ప్రభుత్వం పరిహారం అందించినా ప్లాట్లు(నివేశనా స్థలం) ఇవ్వరా.. మేము ఏం పాపం చేశామని మండలంలోని మేడిపల్లి, నానక్‌నగర్, తాటిపర్తి, కుర్మిద్ద గ్రామాలకు చెందిన బాధిత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ భూములు తీసుకున్నా.. ఇంటి స్థలం ఎందుకు ఇవ్వరని వారు ప్రశ్నిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం ఫార్మాసిటీ కోసం భూములు ఇచ్చిన రైతులకు ఇంటి స్థలం కేటాయించినట్లు రైతుల పేర్లతో కూడిని లిస్టును గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించారు. అయితే, కొందరి రైతుల పేర్లు లేకపోవడంతో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలను ఆశ్రయించి న్యాయం చేయాలని కోరారు. అధికారులు తమ పేర్లను లిస్టులో ఎందుకు పెట్టలేదో అని వాపోతున్నారు. నాలుగు గ్రామాల్లో 30 మంది రైతుల పేర్లు లిస్టులో రాలేదని బాధితులు తెలిపారు. కుర్మిద్దలో 1,240 మంది, నానక్‌నగర్‌లో 359 మంది, మేడిపల్లిలో 1,601, తాటిపర్తిలో 545 మంది రైతుల పేర్లు మాత్రమే లిస్ట్‌లో ఉన్నాయి. భూమి తీసుకున్న అధికారులు పరిహారం అందించారని, ఇంటి స్థలం ఎందుకివ్వడం లేదో తేచడం లేదని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు.


రైతులందరికీ ప్లాట్లు ఇవ్వాలి



ఫార్మాసిటీకి భూమి ఇచ్చిన ప్రతీ రైతులకు ప్లాటు ఇవ్వాలి. ఇంటిస్థలం రాని రైతుల పేర్ల వివరాలను రెవెన్యూ అధికారులు తెప్పించుకొని న్యాయం చేయాలి. ఇంటి స్థలం కేటాయించే విషయంలో అధికారులు మరోమారు గ్రామాల్లో దండోరా వేయించాలి. రైతులకు పరిహారం అందించిన లిస్టను పరిశీలించి ఆదుకోవాలి.

- అలంపల్లి నర్సింహ, సీపీఎం మండల కార్యదర్శి

సామాజిక సేవలో ముందుండాలి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న వంశీచంద్‌రెడ్డి, కసిరెడ్డి

ఆమనగల్లు, జనవరి 11(ఆంధ్రజ్యోతి): సామాజిక సేవ, ప్రజా చైతన్య కార్యక్రమాల్లో రెడ్డి సేవా సమితి సభ్యులు ముందుంటూ చురుకైన పాత్ర పోషించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి , ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డిలు పిలుపునిచ్చారు. ఆమనగల్లు పట్టణ సమీపంలోని తోడేటి చెన్నారెడ్డి గార్డెన్‌లో ఆదివారం పాలమూరు రెడ్డి సేవా సమితి క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సేవా సమితి నాయకులతో కలిసి 2025 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు. అనంతరం కల్వకుర్తి రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు పసుల శేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కసిరెడ్డి, వంశీచంద్‌లు మాట్లాడుతూ రెడ్డి సేవా సమితి సభ్యులు, రెడ్డి సేవా సమితి సభ్యులు, నాయకులు యెన్నం భూపతిరెడ్డి, కాయితి చిన్నారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, తిరుపతిరెడ్డి, నర్సింహరెడ్డి, కర్నాటి కొండల్ రెడ్డి, నర్సింహ్మా రెడ్డి, రఘుపతిరెడ్డి, పర్వత్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి రాంచంద్రారెడ్డి, అనంత రెడ్డి, గోలి సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సంస్థాగత నిర్మాణంపై బీజేపీ నజర్

» 24 మండలాలు, డివిజన్లు, కార్పొరేషన్లకు అధ్యక్షుల ప్రకటన

» జిల్లా కౌన్సిల్ సభ్యులుగా మరో 24 మంది నియామకం

రంగారెడ్డి అర్బన్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించిన బీజేపీ జిల్లాలోని 24 మండలాలకు అధ్యక్షులను ప్రకటించింది. మండల అధ్యక్షులతో పాటు జిల్లా కౌన్సిల్ సభ్యులను రాష్ట్ర సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి యెండల లక్ష్మీనారాయణ, జోనల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎడ్ల అశోక్‌రెడ్డి ప్రకటించారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాలన్న సంకల్పంతో పనిచేయాలని వారు సూచించారు. త్వరలోనే మిగతా మండల కమిటీలను నియమించనున్నారు.

మండల, డివిజన్, కార్పొరేషన్ అధ్యక్షులు వీరే..

చేవెళ్ల మండల బీజేపీ అధ్యక్షుడిగా అత్తెల్లి అనంత రెడ్డి, నవాబుపేట మండల అధ్యక్షుడిగా సంగీతం చంద్ర కాంత్, మొయినాబాద్ మండల అధ్యక్షుడిగా మాదాపూర్ శ్రీకాంత్, షాబాద్ మండల అధ్యక్షుడిగా మద్దూరి మాణయ్య, శంకర్‌పల్లి రూరల్ అధ్యక్షుడిగా కుంటి లీలావతి, శంకర్‌పల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడిగా చందిప్ప దయాకర్‌రెడ్డిని ప్రకటించారు. మీర్‌పేట్‌పేట్ కార్పొరేషన్-1 అధ్యక్షుడిగా పి. భిక్షపతిచారి, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్-2 అధ్యక్షుడిగా ముకేష్ ముదిరాజ్ తులసి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్-1 అధ్యక్షుడిగా ఆర్.రామకృష్ణారెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ -2 అధ్యక్షుడిగా రామిది వెంకట్‌రెడ్డి, మహేశ్వరం మండల అధ్యక్షుడిగా టి. యాదీష్, కందుకూరు మండల అధ్యక్షుడిగా నిమ్మ అంజిరెడ్డి నియమించారు. తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడిగా బారిగళ్ల హేమలత, సరూర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడిగా మిట్టపల్లి నర్సింహారెడ్డి, ఆర్‌కే పురం అధ్యక్షుడిగా ముంత రాములు యాదవ్, నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షుడిగా మొండే నాగేష్, అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడిగా సొలిగే వెంకటేష్, మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడిగా బాల్‌రెడ్డిగారి రవికాంత్‌రెడ్డి, మంచాల మండల అధ్యక్షుడిగా సుకారం విజయ్‌కుమార్, తలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షుఇగా ఎలిమినేటి నర్సింహారెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షుడిగా మత్యాల మహేందర్, ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షుడిగా గుజ్జల నర్సింహారెడ్డి, ఇబ్రహీంపట్నం రూరల్ అధ్యక్షుడిగా గోదాల శేఖర్‌రెడ్డి, షాద్‌నగర్ మున్సిపాలిటీ అధ్యక్షుడిగా శేఖర్‌రెడ్డిని నియమించారు.

జిల్లా కౌన్సిల్ సభ్యులు వీరే..

జిల్లా కౌన్సిల్ సభ్యులుగా దేవుని శర్వలింగం, సామరాల రామకృష్ణారెడ్డి, తూర్పు మాధవరెడ్డి, పెసరి సతీష్‌రెడ్డి, కొలను శ్రీనివాస్‌రెడ్డి, వాసుదేవకన్న, ముత్తంగి కరుణానిధి, కె. సోమేశ్వర్, జోరాల ప్రభాకర్, జి. శివారెడ్డి, ఎస్. మాధవ చారి, సదామల్లారెడ్డి, రాచలక్ష్మణ్, చినమ్ సతీష్, గోవింద గిరి శివరాజ్, సబుదా విజయకుమార్, చిలుకూరి బీరప్ప, పాండు, శానమ్ అర్జున్‌గౌడ్, అడివు రాఘవేందర స్వామి, రామగళ్ల నర్సింహ్మగౌడ్, ఉడుతల నర్సింహారెడ్డి, నర్సింహ్మా గౌడ్‌ను జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ప్రకటించారు.

గురుకుల విద్యా సంస్థల ప్రవేశ పరీక్షల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న స్పీకర్ ప్రసాద్

ధారూరు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ గురుకుల విద్యాసంస్థల ప్రవేశ పరీక్షల పోస్టర్‌ను ఆదివారం రాష్ట్ర శాసనసభ స్పీకర్ జి.ప్రసాద్ కుమార్ ఆవిష్కరించారు. రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కేటగిరిల్లో 6 నుంచి 9వ తరగతికి గల సీట్ల కోసం నిర్వహించే గురుకు ప్రవేశ పరీక్షలను అర్హత గల విద్యార్థిని, విద్యార్థులు వినియోగించుకోవాలని స్పీకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మోమిన్‌పేట్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీ ప్రిన్సిపాల్ సీహెచ్ ఉషాకిరణ్, బంట్వారం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ సునీత పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



గురుకుల ప్రవేశ పరీక్ష వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తదితరులు

పరిగి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థలోనే నాణ్యమైన విద్య అందుతుందని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురుకుల ప్రవేశ పరీక్షలకు సంబంధించి వాల్‌పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుకుల పాఠశాలల్లో కార్పొరేట్ సంస్థలకు దీటుగా ఉంటున్నాయని తెలిపారు. విద్యార్థులకు మెన్యూతోపాటు, నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తెలిపారు. ప్రవేశ పరీక్షలో రాసి అడ్మిషన్‌లు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిగి, నంచర్ల పాఠశాలల ప్రిన్సిపాల్‌లు థామస్‌రెడ్డి, ప్రశాంత్‌కుమార్,పేరెంట్ కమిటీ అధ్యక్షుడు భాస్కర్, శ్రీకాంత్‌రెడ్డి, షాహిద్, నవాజ్‌లు పాల్గొన్నారు.

పందెం కో'ఢీ'

(3వ పేజీ తరువాయి)



భలే గిరాకీ ఉంటుంది. పందేలకు ఈ ప్రాంతం కోళ్లను కొనుగోలు చేసి ఆంధ్రాకు తీసుకెళ్తుంటారు. ఒక్కో పందెం కోడి పుంజు ధర రూ.25నుంచి రూ.50వేల వరకు అమ్ముడు పోతాయి. ఇప్పటికే చాలామంది పందెం కోళ్లను కొనుగోలు చేసి ఆంధ్రాకు తీసుకెళ్లారు.

ప్రత్యేకంగా పందెం కోళ్ల పెంపకం..

మొయినాబాద్ మండలంతో పాటు నగరశివారులోని వ్యవసాయ క్షేత్రాల్లో కోడి పందేల కోసం కోళ్లను ప్రత్యేకంగా పెంచుతున్నారు. వీటి పెంపకానికి సంవత్సరం నుంచి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. వ్యవసాయ క్షేత్రాల్లో ప్రత్యేక షెడ్లు ఏర్పాటు చేసి అందులో ఒక్కో కోడికి ఒక్కో జాలి ఏర్పాటు చేస్తారు. వాటికి రాగులు, సజ్జలు ఆహారంగా ఇస్తుంటారు. కోడి పుంజులు బలంగా ఉండేందుకు ఖాజు, దాం వంటివి సైతం తినిపిస్తుంటారు. రోజూ వాటిని శుభ్రం చేస్తూ పందెంలో పాల్గొనే విధంగా శిక్షణ ఇస్తుంటారు. పందెం కోళ్ల పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా ఓ మనిషి ఉంటాడు. సంవత్సరం పొడువునా పెంచి సంక్రాంతి పండగకు వీటిని విక్రయిస్తుంటారు. పందెం కోళ్ల పెంచుతూ కొందరు లాభాలు గడిస్తున్నారు. పందెం కోళ్లకు మంచి డిమాండ్ ఉండటంతో చాలా మంది వీటిని పెంచేందుకు ఆసక్తి చూపుతున్నారు.

మొయినాబాద్ మండలంలో...

మొయినాబాద్ మండలం నాటుకోళ్ల పెంపకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. తోలుకట్ట, అజీజ్‌నగర్, కనకమామిడి, అమడాపూర్, రెడ్డిపల్లి, చందానగర్ తదితర గ్రామాల పరిధిలోని వ్యవసాయ క్షేత్రాల్లో నాటు కోళ్ల పెంపకం చేపడుతున్నారు. రాజేంద్రనగర్‌తో పాటు ఆంధ్ర, తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి ఒక్కో కోడిపిల్లను రూ. 50 నుంచి రూ.75కు కొనుగోలు చేసి తీసుకొస్తారు. కోడి కోతకు వచ్చేసరికి 90 నుంచి 100 రోజుల సమయం పడుతుంది. కోతకు వచ్చేసరికి మూడు నెలల్లో ఒక్కో నాటు కోడి కిలోన్నర నుంచి రెండుకిలో బరువు వరకు పెరుగుతుంది.

పండగ పూట.. ధరల మంట

(3వ పేజీ తరువాయి)

కుటుంబాలు సరదాగా సంక్రాంతి పండుగను జరుపుకునే పరిస్థితులు లేవు. ఈ ధరలతో పండగకు అవసరపడే నిత్యావసర వస్తువులు కొనుగోలుచేసే పరిస్థితిలోలేమని పలువురు చెబుతున్నారు. నిన్నఉన్న ధరలు నేడులేవు... నేటి ధరలు రేపు ఉండటం లేదని వాపోతున్నారు. ముందేన్నడూ లేని విధంగా నిత్యావసరాల ధరలు పెరగడంతో పండగలకు దూరం కావాల్సివస్తుందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ముఖ్యంగా కూరగాయలు, సరుకుల ధరలు ఉట్టిక్కి చూస్తున్నాయి.

కాగుతున్న వంటనూనె

వంట నూనెల ధరలు భగ్గుమంటున్నాయి. ఎంతకూ తగ్గనంటున్నాయి. సంక్రాంతి పండగకు సామాన్యులకు దడ పుట్టిస్తున్నాయి. పిండి వంటల నూనెలు మండి పోతున్నాయి. ఇక రోజు వంటల్లో సరిపడా నూనె వాడేందుకు ఒకటికి, రెండు సార్లు ఆలోచించే పరిస్థితి వచ్చేసింది. సంక్రాంతి పండగ సందర్భంగా పిండి వంటలకు ఎక్కువగా నూనెనే ఉపయోగించాల్సి ఉంటుంది. పేదవాళ్ల నుంచి ధనికుల వరకు అందరూ వాడే నూనెలు బ్రాండెడ్ మినహా అంతా సమానమే. ప్రస్తుతం పండగల సందర్భంగా నూనె ధర సలసల మరుగుతోంది. పల్లి నూనెల కిలో రూ. 150 ఉండగా సన్‌ఫ్లవర్ నూనె 140, పామాయిల్ రూ. 95 నుంచి 120 వరకు పెరిగింది. లోకల్ కంపెనీల నూనెలు పది రూపాయల వరకు పెంచారు. నూనెలంటనే భయపడే పరిస్థితి వచ్చింది.

తగ్గని వెల్లుల్లి ఘాటు..

వెల్లుల్లీ ఘాటు తగ్గటం లేదు. గత ఎనమిది నెలల నుంచి వెల్లుల్లీ ధర తగ్గటం లేదు. తుఫాను ప్రభావంతో మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఏపీలో కురిసిన వర్షాల ప్రభావంతో వెల్లుల్లీ, ఉల్లి ఘాటు తగ్గడం లేదు. వెల్లుల్లి కిలో రూ. 280 నుంచి 320 వరకు ధర పలుకుంది. ఉల్లి ధర తెల్లరకం కిలో రూ.40 , ఎర్రరకం రూ.35 చొప్పున విక్రయిస్తున్నారు.

వంట నూనె కొనలేకపోతున్నాం



వంట నూనె కొనలేకపోతున్నాం. నూనెతో పాటు పప్పుల ధరలు బాగా పెరిగాయి, వంట నూనెలతో పాటు పప్పుల ధరలు బాగా పెరగడంతో పండగ ఎలా చేసుకోవాలో తోచడం లేదు. ధరల పెరుగదల కారణంగా పాఠశాలలో వంట చేయడానికి అప్పులు చేయకతప్పదు. నిత్యావసరసరకుల ధరలను అదుపులో ఉండేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి.

- శారద, యాచారం

వివేకానందుడి జీవితం ఆదర్శనీయం

- ప్రజాప్రతినిధులు, నాయకులు
- ఘనంగా నరేంద్రుడి జయంతి
- చిత్రపటాలు, విగ్రహాల వద్ద ఘన నివాళి



షాద్‌నగర్ అర్బన్ : నివాళులర్పిస్తున్న శ్రీవర్ధన్‌రెడ్డి, రమేష్ తదితరులు

చేవెళ్ల/శంకర్‌పల్లి/షాబాద్/ఆమనగల్లు/కడ్తాల/తలకొండపల్లి/ఇబ్రహీంపట్నం/కందుకూరు/చేవెళ్ల/షాద్‌నగర్ అర్బన్/కేశంపేట, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం తెలిపారు. వివేకానంద జయంతి సందర్భంగా ఆదివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఆయన విగ్రహానికి కాంగ్రెస్, బీజేపీ నాయకులు నివాళులర్పించారు. మాజీ జెడ్పీటీసీ మాలతికృష్ణారెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మన్లు వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, బీజేపీ యువనాయకుడు డాక్టర్ వైభవ్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, సీనియర్ నాయకుడు సున్నపు వసంతం, నాయకులున్నారు. అదేవిధంగా శంకర్‌పల్లి మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు బీర్ల సురేష్ కురుమ శంకర్‌పల్లిలో వివేకానందుడి చిత్రపటానికి నివాళులర్పించారు. నర్సింహరెడ్డి, వీరేందర్, శ్రీపాల్‌రెడ్డి, లోకేష్ తదితరులున్నారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, పురోహితుడు శ్రీనుపంతులు షాబాద్ మండల కేంద్రంలో వివేకానందుడికి నివాళులర్పించారు. అనంతరం వివేకానంద పొదుపు సంఘం వారు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి వ్యాసరచన పోటీల్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ పురస్కారాలు, నగదు అందించారు. సంఘం సభ్యులు, బీజేపీ నాయకులు మాణయ్య, మహేష్, మహేందర్, ఉపేందర్‌రెడ్డి, మహేందర్, విజయ్‌కుమార్, నాయకులున్నారు. ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు విక్రమరెడ్డి, కౌన్సిలర్ విజయ్‌కృష్ణ, ఏబీవీపీ సీనియర్ నాయకుడు శ్రీకాంత్‌సింగ్‌లు ఆమనగల్లు పట్టణంలో ఏబీవీపీ రాష్ట్ర నాయకులు లండం మల్లేశ్, గోరటి భరత్‌ల ఆధ్వర్యంలో వివేకానందుడి విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం శోభయాత్ర నిర్వహించారు. బీజేపీ మండలాధ్యక్షుడు శ్రీను, బీజేపీ, ఏబీవీపీ నాయకులు, కౌన్సిలర్లు సురేశ్, సాయి, మల్లేశ్, సుమన్ నాయక్, తరుణ్, శివ, తదితరులున్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బీసీ సంక్షేమ సంఘంరాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ ఉముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బీచ్యనాయక్, రాంచందర్ నాయక్, దోనాదుల మహేశ్, భిక్షపతి, రాజేశ్, బోసు రవి, తదితరులు పాల్గొన్నారు. వివేకానందుని బోధనలు యువతకు స్ఫూర్తిదాయకమని ఫార్చ్యూన్ బట్టర్‌ఫ్లై సీటీ ఎండీ శేషగిరిరావు అన్నారు. కడ్తాల మండల కేంద్రం సమీపంలో ఫార్చ్యూన్ బట్టర్‌ఫ్లై సీటీ లో నూతనంగా ఏర్పాటు చేసిన వివేకనందుడి విగ్రహాన్ని శేషగిరి రావు ఆవిష్కరించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేశ్, ప్రిన్సిపాల్ సంజీవ్, ఉపాధ్యాయులన్నారు. వివేకానంద జయంతి వేడుకలు తలకొండపల్లి మండల కేంద్రంలో నిర్వహించారు. బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి నీలకంఠ పాండు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బక్కి కుమార్, వెంకటేశ్, భరత్, అబిషేక్, శేఖర్, వికాస్, రాజు, నవీన్, శివ, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు. బీజేవైఎం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. నియోజకవర్గ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నర్సింహరెడ్డిలు ప్రారంభించారు. ఏసీపీ కేపీపీ రాజు, సీఐ మధు, బీజేపీ నాయకులు పోరెడ్డి నర్సింహారెడ్డి, బోసు పల్లి ప్రతాప్, ముత్యాల భాస్కర్, నాయిని సత్యనారాయణ, కొప్పు బాష, పోరెడ్డి అర్జున్‌రెడ్డి, నోముల దయానంద్‌గౌడ్, జక్కు రవీందర్‌రెడ్డి, తదితరులున్నారు. వివేకానందుడి జయంతి వేడుకలను మంచాల మండల పరిధిలో ఘనంగా జరుపుకున్నారు. ఆరుట్లలోని ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నూకం రాజు, కొంగర జనార్దన్‌రెడ్డి, మొండు వెంకట్‌రెడ్డి, కొంగర శేఖర్‌రెడ్డి, నారాయణ రెడ్డి, గోగిరెడ్డి యాదగిరిరెడ్డి, రవీందర్‌రెడ్డి, గుడ్డిమల్లి రవి, గంట నర్సింహారెడ్డి, వెంకటాచారి, తదితరులున్నారు. పీసీసీ సభ్యుడు జంగారెడ్డి, బీజేపీ మహేశ్వరం కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, ఆ పార్టీ మాజీ అధ్యక్షుడు మల్లారెడ్డి, ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీరామ్‌లు కందుకూరు మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన వివేకానందుడి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. భానుప్రసాద్, నర్సింహ, జ్యోతిప్రసాద్, వెంకట్‌రెడ్డి, దామోదర్‌గౌడ్, అనిల్, కుమార్, విఘ్నేశ్వర్‌రెడ్డి, తదితరులున్నారు. రిటైర్డ్ ఎస్బీఐ మేనేజర్ గోపాలచారి, ఇంజనీర్ ఆర్కిటెక్ట్ మహేశ్‌గౌడ్. ఎస్ఆర్ఐ వెంకటరమణారెడ్డిలు చేవెళ్ల మండల కేంద్రంలోని వివేకానంద కళాశాల వార్షికోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి, డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి, కోశాధికారి ప్రభాకర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. షాద్‌నగర్ పట్టణంలో వివేకానందుడి జయంత్యుత్సవాలల్లో ప్రజాప్రతినిధులు, వక్తలు పాల్గొన్నారు. ఫరూఖ్‌నగర్‌లో వివేకనందుడి విగ్రహానికి ఎమ్మెల్యే శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నివాళులర్పించారు. స్వామి వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు పి.సాయిప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతు కాలనీలో నిర్వహించిన ఉత్సవంలో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి, వీహెచ్‌పీ నేత రమేష్, బీఆర్ఎస్ నాయకులు రవీందర్‌యాదవ్, పి.వెంకటేశ్వర్‌రెడ్డి, నటరాజ్‌లు పాల్గొని వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేశంపేట మండలంలో వివేకానందుడి జయంతిని కాంగ్రెస్, బీజేపీ, యువజన సంఘాల నాయకులు నిర్వహించారు. మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహానికి నివాళులర్పించారు. వేముల్‌నర్వ, కొత్తపేట, కొండారెడ్డిపల్లి, ఇప్పలపల్లి, పాపిరెడ్డిగూడ, లింగంధనలో మిత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు వీరేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, ఏఎంసీ డైరెక్టర్లు కరుణాకర్, భాస్కర్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, సుదర్శన్, రూప్లానాయక్, తైద పర్వతాలు, లంకాల సురేష్‌రెడ్డి, పవన్ కుమార్‌రెడ్డి, జంగయ్య, బీజేపీ నాయకులు పసుల నర్సింహ యాదవ్, శ్రీనివాస్, కర్రెడ్ల నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం : చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేవైఎం, బీజేపీ నాయకులు



కడ్తాల : నివాళులర్పిస్తున్న వెంకటేశ్, శ్రీనివాస్ గౌడ్, దశరథ్, రాఘవేందర్, శ్రీనివాస్‌రెడ్డి

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

యాచారం/ఇబ్రహీంపట్నం, జనవరి 12(ఆంధ్రజ్యోతి) : భువనగిరిలో బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ దాడిని నిరసిస్తూ ఆదివారం నిరసన కార్యక్రమాన్ని తలపెట్టడంతో బీఆర్ఎస్ నాయకులను హైదరాబాద్ గ్రీన్‌ఫార్మాసిటీ పోలీసులు, యాచారం పోలీసులు ఆదివారం ఉదయం 5గంటలకే అరెస్టు చేశారు. తర్వాత సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. అలాగే ఇబ్రహీంపట్నంలో నాయకులను అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బుగ్గరాములు, భరత్‌రెడ్డి, రాజ్‌కుమార్, శివపాయి, మహేష్ తదితరులున్నారు.

క్రీడాకారులకు సహకారం అందించాలి

- మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి



మహేశ్వరం : తీగల కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న క్రీడా పోటీల నిర్వాహకులు

మహేశ్వరం, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంత క్రీడాకారులు కేవలం గ్రామ స్థాయికే పరిమితం కాకుండా పాలకులు, ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహకాలను అందిపుచ్చుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని, క్రీడాకారుల అభివృద్ధికి ప్రతీ ఒక్కరు సహకరించాలని మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. పెండ్యాలలో నవభారతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో జైత్వారం నారాయణరెడ్డి, మదిలపురం ప్రేమలమ్మ జ్ఞాపకార్థం రాజశేఖర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డిల ఆర్థిక సౌజన్యంతో వివేకానంద 23వ రాష్ట్ర స్థాయి కబడ్డీ చాలెంజ్ కప్ పోటీలను ఆదివారం ప్రారంభించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు శ్రీరాములుయాదవ్, వై. జంగయ్య, ఆయుళ్ల యాదయ్య, రాజేష్, జగన్మోహన్‌రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

కడ్తాల్ : యువత, విద్యార్థులు క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్‌లు అన్నారు. గడ్డమీది తండాలో జీపీటీ-7 ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీని వారు ప్రారంభించారు. మాజీ సర్పంచ్ పాండునాయక్, నాయకులు హీరాసింగ్, రమ, రమేశ్, బన్సిలాల్, తులసీరామ్‌నాయక్, సోమ్లు, తదితరులున్నారు.

చౌదరిగూడ : గెలుపోటములను సమానంగా భావించాలని మాజీ సర్పంచ్ మొకర్ల గోపాల్ అన్నారు. కాస్లాబాద్, కాస్లాబాద్ తండాలో ఐదు రోజులుగా నిర్వహించిన కేపీఎల్ ప్రీమియర్ లీగ్ సీజన్-5 క్రికెట్ పోటీ ముగింపు మ్యాచ్‌లో ఆర్ఆర్ జట్టుపై కేకేఆర్ జట్టు విజయం సాధించింది. గెలుపొందిన జట్టుకు మాజీ సర్పంచ్ గోపాల్ రూ.30వేలు, రన్నర్ జట్టు ఆర్ఆర్‌కు ఉపసర్పంచ్ రాజేష్ రూ.20వేల నగదుతో పాటు ట్రోఫీలను అందజేశారు.

కేశంపేట : క్రీడలలో రాణిస్తే జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నందారం అశోక్ యాదవ్ అన్నారు. సంగెంలో ఎస్‌పీఎల్ సీజన్8 క్రికెట్ పోటీలను ప్రారంభించారు. గ్రామ యువజన సంఘాల నాయకులు కుమ్మరి శ్రీను, వేణుగోపాల చారి, అనీల్ కుమార్ గౌడ్, సలీం, తదితరులున్నారు.



ఆదిభట్ల : క్రీడాకారులనుద్దేశించి మాట్లాడుతున్న మర్రి నిరంజన్‌రెడ్డి

మంచాల : ఆరుట్లలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడలను సీఐ మధు ప్రారంభించారు. జాపాలలో చేతాళ్ల సంజీవ స్మారక క్రీడోత్సవాలు ప్రారంభమయ్యాయి. చెన్నారెడ్డిగూడలో మాజీ జెడ్పీటీసీ యాదయ్య, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ తదితరులు పోటీలు ప్రారంభించారు.

ఆదిభట్ల : యువత చదువులతో పాటు క్రీడల్లో రాణించాలని ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆదిభట్లల్లో కౌన్సిలర్ కోరె కలమ్మ జంగయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నీని ఆయన ప్రారంభించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈసీ శేఖర్‌గౌడ్, పల్లె గోపాల్‌గౌడ్, పాండురంగారెడ్డి, శ్రీనివాస్‌చారి, బండ రాజు, జమ్మ శ్రీశైలం, శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్ : యువకులు క్రీడలతో పాటు ఉద్యోగ సాధనలో రాణించాలని కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఐక్యత క్రికెట్ టోర్నీ ముగింపులో పాల్గొని బహుమతులు అందించారు. వార్డు సభ్యులు భిక్షపతి, ముత్తి కృష్ణ, సిద్దిగారి దాసు, కొప్పు కృష్ణ, మంకి మోహన్, ముసలి మహేష్, గరిగల్ల కృష్ణ, సిద్దిగారి వెంకటేష్, కంబాలపల్లి అంజి, శ్రీకాంత్, శంకర్ తదితరులున్నారు.



చౌదరిగూడ : విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న నాయకులు

ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

సీపీఎం మండల కన్వీనర్ బాల్‌రాజ్

కందుకూరు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదల సంక్షేమాన్ని విస్మరిస్తూ అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి సీపీఎం నిరంతరం కృషి చేస్తుందని ఆ పార్టీ మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ తెలిపారు. ఆదివారం మండలంలోని ఆకుల మైలారం గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ గ్రామ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారన్నారు. ఈక్రమంలో సీపీఎం నిరుపేదల సమస్యల పట్ల నిరంతరం ముందుండి పోరాటం చేస్తున్నట్లు గుర్తు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని ఆకులమైలారం గ్రామ శాఖ కన్వీనర్‌గా ఎ.భరత్, సహాయకార్యదర్శిగా ఆర్.జంగయ్య, కమిటీ సభ్యులుగా ఆర్.ఐలయ్య, ఎన్.అంజమ్మ, జి.మౌనిక, జి.వనస, అర్చన, మధుకర్, కె.శివానంద్, కె.నగేష్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీయ నేతలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

తలకొండపల్లి : మండల పరిధిలోని చిపునుంతల గ్రామానికి చెందిన యాదయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం యాదయ్య మృతదేహాన్ని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు డోకూరు ప్రభాకర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు గుజ్జల మహేశ్‌లు సందర్శించి పూలమాలలువేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి ప్రభాకర్‌రెడ్డి రూ. 3వేలు, గుజ్జల మహేశ్ రూ. 3వేల ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెన్నకేశవులు, మాజీ సర్పంచ్‌లు రఘుపతి కృష్ణయ్య, నాయకులు పెంటయ్య, జంగయ్య, శ్యామ్‌లాల్, సాయినాథ్ , తదితరులు ఉన్నారు.

కడ్తాల్ : మండల పరిధిలోని వంపుగూడ గ్రామంలో ఆదివారం కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పోతుగంటి అశోక్ ఆధ్వర్యంలో లేబర్ కార్డు కలిగిన వారికి తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ జిల్లా నాయకుడు సురేందర్ రెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ రిపోర్టులు అందజేశారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఉచిత ఆరోగ్యపరమైన హెల్త్‌క్యాంప్స్ నిర్వహించడం సంతోషమని, లేబర్‌కార్డు ద్వారా బీమా సదుపాయంతో పాటు, ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. నాయకులు కృష్ణయ్య, రాములు, జంగయ్య, యాదయ్య, చెన్నమ్మ, రాములమ్మ,మౌనిక, లక్ష్మీ, పూజ, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

మంచాల : యాదాద్రి-భువనగిరి జిల్లా కార్యాలయంపై దాడికి పాల్పడిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చీరాల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మంచాలలోని షర్మంజీ గార్డెన్స్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తే దాడులు చేయడం సమంజసం కాదన్నారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతామని స్పష్టం చేశారు. ఏర్పుల చంద్రయ్య, బహదూర్, వెంకటేష్‌గౌడ్, చిందం రఘుపతి, నూతనగంటి శేఖర్, బద్రీనాథ్‌గుప్త, గంటవిజయ్, జంబుల కిషన్‌రెడ్డి, జానీపాష, నారియాదయ్య, మహేందర్, బెల్లి గోపాల్, మంకు వినోద్, అమర్, జంగయ్య, శంకర్, నిఖిల్, బైకని మహేందర్, బొట్టు ప్రవీణ్, బిక్షపతి, శేఖర్‌గౌడ్, ప్రశాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదిభట్ల : పేకాట స్థావరంపై ఎస్వోటీ, ఆదిభట్ల పోలీసులు దాడులు నిర్వహించారు. మమ్మరాజుగూడ సమీపంలో ఉన్న మైస్పేస్ వెంచర్లో ఆదిభట్లకు చెందిన ఏడుగురు బెట్టింగ్ పెట్టి పేకాట ఆడుతున్నారని సమాచారం అందుకొని దాడులు నిర్వహించారు. వారి నుంచి రూ.31,180 నగదు, రెండు సెట్ల పేకాట కార్డులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

తలకొండపల్లి : గట్టిప్పలపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటుచేయాలని జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 73వ రోజుకు చేరాయి. సంఘీభావంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. జేఏసీ నాయకులు, యువకులు, గ్రామ నేతలు కూర్చున్నారు. అశోక్‌గౌడ్, శరత్ చంద్ర తదితరులున్నారు.

క్రైం కార్నర్

అక్రమంగా ఇసుక తరలింపు.. ట్రాక్టర్ సీజ్

కేశంపేట, జనవరి 12(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కాకునూర్ గ్రామ శివారులోని పెద్దవాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఆదివారం కేశంపేట పోలీసులు సీజ్ చేశారు. కేశంపేట ఇన్‌స్పెక్టర్ నరహరి తెలిపిన వివరాల ప్రకారం.. కాకునూర్ గ్రామ శివారులోని పెద్దవాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారంతో పీసీ సీహెచ్ శ్రీశైలం పెట్రోలింగ్ వాహనంతో వెళ్లి కాకునూర్‌లో తనిఖీలు చేయగా, ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను గుర్తించారని తెలిపారు. డ్రైవర్‌ను అనుమతులు చూపించాల్సిందిగా కోరగా.. లేవని చెప్పడంతో ఇసుక లోడ్‌తో ఉన్న ట్రాక్టర్‌ను సీజ్ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈమేరకు కానిస్టేబుల్ సీహెచ్ శ్రీశైలం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య

షాద్‌నగర్ అర్బన్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని పేదలందరికీ నాణ్యమైన విద్యనందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న అడ్మిషన్ల పోస్టర్‌ను ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో ఆవిష్కరించారు. 6 నుంచి 10వ తరగతి వరకు ఉన్న ఖాళీల్లో పేద విద్యార్థులకు అడ్మిషన్లు ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు కావాల్సిన సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తున్నదని, పేద విద్యార్థులందరు విధిగా చదువుకుని ప్రయోజకులుగా ఎదుగాలని ఎమ్మెల్యే కోరారు. కమ్మదనం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విద్యుల్లత, కొందుర్గు ప్రిన్సిపాల్ కుర్షిత్ తదితరులు పాల్గొన్నారు. కాగా, అనాథాశ్రమాల్లో జీవనం గడుపుతున్న వారికి ప్రతీఒక్కరు చేతనైన సహాయం చేయాలని ఎమ్మెల్యే శంకర్ పిలుపునిచ్చారు. షాద్‌నగర్ మున్సిపాలిటీలోని ఎఫ్‌సీఎన్ ఫౌండేషన్‌లో ఉన్న అనాథల మధ్య మాజీ జడ్పీటీసీ సభ్యుడు శ్యాంసుందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనాథలకు అన్నదానం చేశారు.

కుమ్మరి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

షాద్‌నగర్ కుమ్మరి సంఘం క్యాలెండర్‌ను ఆదివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షుడు శ్రీశైలం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అగ్గనూరి విశ్వం, కృష్ణారెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, గడ్డం శ్రీనివాస్‌యాదవ్, సర్వర్‌పాష, సంఘం నా యకులు దయానంద్, వీరన్న, రాయికల్ శ్రీనివాస్, వెంకటయ్య, వెంకటేష్, రమేష్, సాయిబాబా, ఆంజనేయులు తదితరులున్నారు.

వృద్ధులపై దయ కలిగి ఉండాలి



దుప్పట్లు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

కేశంపేట, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ వృద్ధుల పట్ల దయతో ఉండాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. చింతకుంటపల్లిలో మాజీ సర్పంచ్ పోచమోని పార్వతమ్మ జంగయ్య యాదవ్‌ల కుమారుడు రమేష్ యాదవ్ నేతృత్వంలో ఆదివారం వృద్ధులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ఆయన దుప్పట్లు పంపిణీ చేశారు. ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, జమాల్‌ఖాన్, వెంకట్‌రెడ్డి, అంజిరెడ్డి, జగత్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, మురళిమోహన్, మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


బీసీలు అన్ని రంగాల్లో రాణించాలి



సురేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు, గ్రామస్తులు

షాబాద్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): బీసీలు అన్ని రంగాల్లో రాణించాలని సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఏట్లఎర్రవల్లిలో ఆదివారం పీసరి సురేందర్‌రెడ్డికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సురేందర్‌రెడ్డి బీసీలకు తన సొంత ప్లాట్‌లో ఆయన తల్లితండ్రులు రాజమ్మ, సత్తిరెడ్డిల జ్ఞాపకార్థం బీసీ కమ్యూనిటీ భవనాన్ని సుమారు రూ.20 లక్షలతో నిర్మించి గ్రామస్తులకు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలన్నారు. వెనకబడిన కులాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి, అమలు చేస్తుందన్నారు. వాళ్ల అభివృద్ధి కోసం తాము ఎప్పుడు ముందు వరుసలో ఉంటామన్నారు. మాజీ సర్పంచ్ పీసరి అనితారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పీసరి వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోపాల్, గ్రామస్తులు యూత్ కమిటీ సభ్యులున్నారు.

గురుకుల ప్రవేశ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య తదితరులు

చేవెళ్ల, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): గురుకుల ప్రవేశ పరీక్షను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే యాదయ్య తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురకుల కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పోస్టర్‌ను ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు గురుకులాల్లో ప్రవేశం పొందేందుకు అవకాశం ఉందన్నారు.

ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

ఆమనగల్లు/కడ్తాల్/కేశంపేట, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఏఐసీసీ కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు ఆమనగల్లు పట్టణంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జగన్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద నిర్వహించారు. కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేక్‌కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. పట్టణాధ్యక్షుడు మానయ్య, తదితరులున్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకలో మండలాధ్యక్షుడు బీచ్యానాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రియాంక జన్మదిన వేడుకలు కేశంపేట మండల కేంద్రంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమేష్ నేతృత్వంలో ప్రియాంక గాంధీ చిత్రపటం ఏర్పాటు చేసి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.